keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం 31, మార్చి 2023 పేజీలు 08

జీఎం సుధాకర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న అసోసియేషన్ బాధ్యులు



## అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్

# సేవలు అమోఘం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సమాజంలో ఎదుటివారికి సేవ చేయాలన్న ఆశయంతో తలపెట్టిన ఏ కార్యక్రమం అయినా సక్సెస్ అయి తీరుతుందనీ, తమ సంస్థలో సభ్యులుగా ఉంటూ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే మంచి ఆశయంతో స్థాపించిన అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ విలువైన కార్యక్రమాన్ని తాను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నానని ఎక్స్ ప్రిజం ఆల్ ఇండియా మేనేజర్ కాసుమూరు సుధాకర్ రెడ్డి అన్నారు. ఆగ్రీ ఎంప్లాయీస్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ప్రిజమ్ క్రాప్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులకు సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా యూనియన్ ఉన్నతి కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు, మార్కెట్‌లో డీలర్లు, కంపెనీలో అధికారుల వరకూ అందరితో కలిసి పని చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముందుగా గౌరవప్రదమైన వ్యక్తిత్వాన్ని అలవరుచు కోవాలని ఎన్నొ సూచనలు చేయడం జరిగింది. అంతే కాకుండా అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాల పట్ల ఎంతో ప్రశంసించారు. వినమ్రతతో అసోసియేషన్‌కు విలువైన సూచనలు చేసిన జీఎం సుధాకర్‌రెడ్డికి అసోసియేషన్ బాధ్యులు గుజ్జ అనిల్, మిరియాల పంపత్‌కుమార్, పోటు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా గురువారం జరిగిన మీటింగ్ లో ముఖ్య విషయం గ్రూప్ తాలూకా బ్యాంక్ అకౌంట్ పూర్తి అయ్యింది. కాబట్టి ఏప్రిల్ 1 నుండి 30వ తేది వరకు సభ్యత్వ రుసుము (రెనువల్ ఇన్సూరెన్స్) చేసుకోవాలని అన్నారు. మండలాల వారీగా కమిటీ నియామకం కూడా పూర్తి చేసి మరిన్ని మంచి పనులు చేస్తూ అందరి మన్ననలు పొంది ఖమ్మం ఆగ్రీ ఎంప్లాయీస్ యూనియన్ అభివృద్ధి చేయడం మన అందరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. కాసుమూరు సుధాకర్ రెడ్డి ఎక్స్ ప్రిజం ఆల్ ఇండియా మేనేజర్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క 32 సంవత్సరాల అనుభవాన్ని యూనియన్ సభ్యులకు వివరించడం జరిగింది.

## శరవేగంగా

రాయన్నపేటకు అభివృద్ధి సొబగులు

# పల్లెల అభివృద్ధి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే మరెక్కడా లేని విధంగా పల్లెల అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు అభిప్రాయ పడ్డారు. దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ విరాజిల్లు తోందన్నారు. గురువారం బోనకల్ మండలం రాయన్నపేట గ్రామం లో అంతర్గత సీ సీ రోడ్లకు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేయడం జరిగింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామాత్యులు శ్రీ ఎర్రబల్లి దయాకరరావు మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో గ్రామంలో అన్ని సీ సీ రోడ్లు పూర్తి కానున్నాయి. తన స్వగ్రామం రాయన్నపేట రోడ్లకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్‌కి దయాకరరావుకి యంపీ నామా నాగేశ్వరరావుకి నల్లమల కృతజ్ఞతలు తెలియచేయటం జరగింది. గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టనైనది. ఈ కార్యక్రమంలో నల్లమల తో పాటుగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ జంగా రవి, సొసైటీ చైర్మన్ కర్నాటి కోటి, కొండ గ్రామ పెద్దలు తూము రోశయ్య, పారుపల్లి చిరుకందు, వాసిరెడ్డి సుబ్బారావు, చౌదరి తదితరులు పాల్గొన్నారు.








శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమానికి ఏర్పాట్లు.. వివరాలు లోపలి పేజీలో